ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 27.12.2025 సమయం: 1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు, రేపు న్యూఢిల్లీలో జరిగే రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల ఐదవ జాతీయ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

2. ఢిల్లీలో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ-సీడబ్ల్యూసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ్ పాల్గొన్నారు.

3. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ , విదేశాల ప్రజలతో తన ఆలోచనలను పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.

4. రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

**PM-CHIEF SECRETARIES**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న ప్రారంభమైన ప్రధాన కార్యదర్శుల ఐదవ జాతీయ సమావేశానికి ఈరోజు, రేపు అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశం న్యూఢిల్లీలో జరుగుతుంది. జాతీయ అభివృద్ధి ప్రాధాన్యతలపై నిర్మాణాత్మక , నిరంతర చర్చల ద్వారా కేంద్ర-రాష్ట్ర భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం ఈ సమావేశం ముఖ్య లక్ష్యం. ఈ సదస్సులో అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ఉన్నతాధికారులు, వివిధ రంగాల నిపుణులు పాల్గొంటారు.

**NSD**

**సీడబ్ల్యూసీ**

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ-సీడబ్ల్యూసీ సమావేశం ఢిల్లీలోని ఇందిరాభవన్ లో ఈ ఉదయం ప్రారంభమైంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే , లోక్ సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీనియర్ నాయకురరాలు సోనియాగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల్లో ఓటమితో పాటు వచ్చే ఏడాది జరగనున్న పశ్చిమ బెంగాల్ , అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ అసెంబ్లీ ఎన్నికలపై చర్చించే అవకాశం ఉంది.

డెస్క్

**మంత్రి పొన్నం- స్పోర్ట్స్**

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ... క్రీడా పాలసీ తీసుకవచ్చిందని రాష్ట్ర రవాణ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ క్రీడా పోటీలను మంత్రి ప్రారభించారు. ఈ పోటీలలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 900మంది స్పోర్ట్స్ క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసా న్ని శారీరక ఆరోగ్యాన్ని ఇస్తాయని అన్నారు. తమ ప్రభుత్వం ఎల్లవేళలా క్రీడాలను ప్రోత్సాహస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ , ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , ఇతర జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొన్నారు.

**పీటీసీ, కరీంనగర్**

**శివాజీ**

హైదరాబాద్‌లో మహిళా కమిషన్ ఎదుట సినీ నటుడు శివాజీ విచారణ కొనసాగుతోంది. ఇటీవల ఒక చిత్ర ప్రచార కార్యక్రమంలో ఆయన నటీమనుల వస్త్రాధారణపై వివాస్పద

వ్యాఖ్యలు చేయడంతో మహిళా కమిషన్ సుమోటాగా ఆయనకు నోటిసులు పంపి , ఈ రోజు విచారణకు పిలిచింది.

పీటీసీ, హైదరాబాద్

**GHMC**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( GHMC) లోని 60 సర్కిళ్లకు డిప్యూటీ కమిషనర్ల నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ విస్తరణలో భాగంగా సర్కిళ్లను 30 నుంచి 60కి పెంచిన నేపథ్యంలో ఆ సర్కిళ్లకు డిప్యూటీ కమిషనర్లను నియమించింది. మరో రెండు , మూడు రోజుల్లో డిప్యూటీ కమిషనర్లు బాధ్యతలు చేపట్టబోతున్నారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీలో ఉన్న 6 జోన్లను 12కు, 30 సర్కిళ్లను 60కి, 150 వార్డులను 300కి పెంచిన విషయం తెలిసిందే.

డెస్క్

**SCR**

సంక్రాంతి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 11వ తేదీ దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు నడపనుంది. ప్రయాణికుల సౌకర్యార్థం కాకినాడ , సికింద్రాబాద్ మీదుగా వికారాబాద్ , నాందేడ్, మచిలీపట్నం మార్గాల్లో ఆరు ప్రత్యేక రైళ్లు నడపాలని నిర్ణయించింది.

Desk

**హైదరాబాద్ నేరాలు**

ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయని పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. వార్షిక నేర నివేదికను విడుదల చేసిన అనంతరం సజ్జనార్ మాట్లాడుతూ… నేరాల నిర్మూలనలో ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం సమర్థవంతంగా పని చేస్తోందని చెప్పారు.

డెస్క్

**నల్లగొండ**

నల్గొండ జిల్లాలో 2023 లో రహదారులపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు (బ్లాక్ స్పాట్లు) 59 ఉండగా, 2025 నాటికి వాటిని 30కి తగ్గించామని ఎస్పీ శరత్ చంద్ర పవార్ చెప్పారు. వచ్చే ఏడాది చివరి నాటికి రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు లేకుండా చేయాలని ఆయన అధికారులకు సూచించారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్ ల వద్ద జరుగుతున్న రక్షణ చర్యలను వివిధ శాఖల అధికారులతో కలిసి ఎస్పీ పరిశీలించారు.

పీటీసీ, నల్లగొండ

**సూర్యాపేట**

సూర్యాపేట జిల్లాలో 2025 సంవత్సరంలో మొత్తంగా 12 శాతం నేరాలు తగ్గాయని , రోడ్డు ప్రమాదాలు 9 శాతం , దొంగతనాలు 32.8 తగ్గాయని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. సూర్యాపేట జిల్లా పోలీస్ 2025 సంవత్సరం వార్షిక నివేదికను ఆయన విడుదల చేశారు. శాంతి భద్రతలను కాపాడటంలో జిల్లా పోలీసుల పాత్ర ప్రశంసనీయమని చెప్పారు.

పీటీసీ, నల్లగొండ

**భద్రాద్రి కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఈరోజు సాయంత్రం 4 గంటల నుండి "YERU – The River Festival" లో భాగంగా తెప్పోత్సవ ఘాట్ వద్ద ప్రత్యేక ఫ్లాష్ మోబ్ , నది హారతితో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. 230 మంది యువత ఈ ఫ్లాష్ మోబ్ పెర్ఫార్మెన్స్ లో పాల్గొంటారని , యువత సృజనాత్మకతను ప్రోత్సహించడంతో పాటు , నదుల పట్ల అవగాహనను పెంపొందించే విధంగా ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేస్తువన్నట్లు కలెక్టర్ వివరించారు.

పీటీసీ, భద్రాద్రి

**సిరిసిల్లా-BYTE**

అంతర్జాతీయ అంటువ్యాధుల సంసిద్ధత దినోత్సవం సందర్భంగా , రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సంర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రజిత మా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ....

(BYTE డాక్టర్ రజిత)

పీటీసీ, సిరిసిల్లా

MAN KI BATH

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ , విదేశాల ప్రజలతో తన ఆలోచనలను పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది నెలవారీ రేడియో కార్యక్రమంలో 129వ సంచిక. ఈ కార్యక్రమం మొత్తం ఆకాశవాణి , దూరదర్శన్ నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, న్యూస్ ఆన్ ఎయిర్ మొబైల్ యాప్‌లో ప్రసారం అవుతుంది. అలాగే, AIR న్యూస్, DD న్యూస్, PMO, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ YouTube ఛానెల్‌లలో కూడా మన్ కీ బాత్ ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున:ప్రసారం అవుతుంది.

NSD

**WEATHER UPDATE**

రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ విభాగం తెలియజేసింది. కాగా , ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 7 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ నమోదవుతున్నాయి. ఆసిఫబాద్ లో కనిష్ట ఉష్ణోగ్రత 7.4, సంగారెడ్డిలో 7.6, ఆదిలాబాద్ లో 8.8 డిగ్రీలు, హైదరాబాద్ లో పలు చోట్ల పదకొండు డిగ్రీల లోపే కనిష్ట ఉష్ణోగ్రత నమోదైయింది. రాబోయే రెండు రోజులూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ విభాగం సూచించింది.

PN

**ఆసిఫాబాద్-చలి**

ఆసిఫాబాద్ జిల్లాలలో ని తిర్యానీ మండలం గిన్నెదరిలో 7.4° ఉష్ణోగ్రతలు నమోదు కాగా 3 మండలాల్లో 8° కంటే తక్కువగా, 6 మండలాల్లో 10 డిగ్రీల కంటే తక్కువగా కనిష్ట ఉష్ణోగ్రతలు ఉష్ణోగ్రత నమోదవుతున్నాయి. కాగా , చలి ప్రభావిత గ్రామాలలో స్వచ్ఛంద సంస్థలు గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నాయి.

పీటీసీ, ఆసీఫాబాద్

**పొన్నం ప్రభాకర్**

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ లోని సిద్దేశ్వర గుట్టపై అయ్యప్ప స్వామి ఆలయంలో నిన్న జరిగిన మండల పూజ మహోత్సవంలో మంత్రి పాల్గొని , మాట్లాడుతూ... ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం కమ్యూనిటీ భవన నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. హుస్నాబాద్ ప్రాంతం ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందేలా నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలను అభివృద్ధి చేస్తామని మంత్రి చెప్పారు.

పీటీసీ, సిద్ధిపేట

**భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు శ్రీస్వామివారు బలరామ అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు.

పీటీసీ, భద్రాచలం

**నాగర్ కర్నూల్**

నాగర్ కర్నూల్ లోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నాగర్

కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి , ఎంఎల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి , డీఎస్పీ శ్రీనివాస్, మార్కెట్ ఛైర్మన్ రమణ పూజల్లో పాల్గొన్నారు.

పీటీసీ, నాగర్ కర్నూల్ జిల్లా

**వేములవాడ**

సమ్మక్క-సారక్క జాతర సమీపిస్తున్న నేపథ్యంలో , రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పుణ్యక్షేత్రంలో పెరిగిన భక్తుల రద్దీకి అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయ అధికారులను ఆదేశించారు. ఆలయ ఈవో రమాదేవి, అధికారులు, అర్చకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తాగునీరు , చలువ పందిళ్ల ఏర్పాటు , క్యూలైన్లలో అత్యవసర ద్వారాల నిర్వహణ , క్యూలైన్లలో సరైన ఏర్పాట్లు , పరిసరాల పరిశుభ్రత తదితరాలపై దృష్టి సారించాలన్నారు.

పీటీసీ, సిరిసిల్లా